# 6-A

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2017 - 18)

## సాంఘికశాస్త్రం - తెలుగు మీడియం

## పార్టు - ఎ & బి

తరగతి: 6 (గరిష్ఠ మార్కులు: 80 ) సమయం: 2.45 గం॥

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30 గం. సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ లో మూడు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయాలి.
7. సమాధానం స్పష్టంగా రాయాలి.
8. సెక్షన్ - 3 లో మాత్రమే అంతర్గత ఎంపిక ఉంటుంది.

మార్కులు : 60 పార్ట్ - ఎ

### సెక్షన్ - I

సూచనలు : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు. 4×2 = 8 మా ॥


1. పండ్లు కోయటానికి ప్రస్తుతం మీరు ఎటువంటి పనిముట్లు ఉపయోగిస్తున్నారు? ఇవి అందుబాటులో లేనట్లయితే అప్పుడు ఏం చేస్తారు?
2. చేతివృత్తుల వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయసహకారాలు అందుతున్నాయి?
3. ప్రధాన అక్షాంశాల పేర్లు రాయండి.
4. డెల్టా గురించి నీకు తెలిసిన విషయాలు రాయండి.

## సెక్షన్ – II

సూచనలు : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు. **5×4 = 20మా ॥**

5. పట్టికను పరిశీలించి ఈ కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

| రకం | గుర్తులు |
|---|---|
| మీటరుగేజ్ రైలు మార్గం |  |
| బ్రాడ్‌గేజ్ రైలుమార్గం |  |
| తారురోడ్డు |  |
| చెరువు |  |

ఎ) మీటర్‌గేజ్ రైలు మార్గానికి గుర్తు ఏది?


బి)  ఈ గుర్తు దేనిని సూచిస్తుంది?

సి) బ్రాడ్‌గేజ్ రైలుమార్గానికి గుర్తు ఏది?

డి)  ఈ గుర్తు దేనిని సూచిస్తుంది?

6. గ్రామంలోని రైతులందరూ చెరకు లేదా పసుపు పంటలు మాత్రమే పండించడం ఒక మంచి ఆలోచనగా మీరు భావిస్తున్నారా? మీ అభిప్రాయం తెల్పండి.

7. కింది మ్యాప్‌ను పరిశీలించి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.



ఎ) ఆంధ్రప్రదేశ్‌కు ఉత్తరంగా ఉన్న రాష్ట్రం ఏది?

బి) రేణిగుంట రాతి స్థావరం ఏ జిల్లాలో కలదు?

సి) కర్నూలు జిల్లాలోని రాతి కళాస్థావరాలు ఏవి?

డి) పటంలో N అక్షరం ఏ దిక్కును సూచిస్తుంది?

8. "ఆదిమానవులు జంతువులను మచ్చిక చేసుకోవడం ద్వారా వారి జీవితాలు సులభతరమైనవి" అని ఎట్లు చెప్పగలవు?

9. 'గణ' అంటే ఏమిటి? రాజులు పాలించిన రాజ్యాలకు వీటికి తేడా ఏమిటి?

## సెక్షన్ - III

సూచనలు: 1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు. **4×8 = 32 మా ||**

10. మైదాన ప్రాంతంలో ముఖ్యంగా కృష్ణా డెల్టా ప్రాంతంలో జనసాంద్రత ఎక్కువ. దీనికి కారణాలు ఏమిటో వివరించండి.

(లేదా)

పంచాయితీ తీర్పులో న్యాయం జరగలేదని గిరిజనులు భావిస్తే వారికి గల ప్రత్యామ్నాయాలు ఏమిటి?

11. చాలా గ్రామాలలో నైపుణ్యం గల వృత్తి పనివాళ్ళు ఉండేవారు. కమ్మర్లు వ్యవసాయానికి పనికి వచ్చే పనిముట్ల (నాగటిక్రులు, గొడ్డళ్ళు, బాణాలు మొదలైనవి)ను, వంటకు ఉపయోగపడే కుండలు, ధాన్యం నిలవ ఉంచే పాత్రలను కుమ్మరి, బండ్లు, నాగళ్లు, ఇతర గృహ సామగ్రిని వడ్రంగులు, దుస్తులను నేత పనివారు తయారుచేసేవారు. ఉత్పత్తులకు బదులుగా గృహపతులు వారికి ధాన్యం ఇచ్చి ఉండవచ్చు. ఈ ఉత్పత్తులు వ్యవసాయానికి అత్యవసరం. వాటిని సొంతంగా తయారుచేసుకోటానికి గృహపతులకు నైపుణ్యం, సమయం ఉండవు.

పై పేరా చదివి గ్రామాలలో వృత్తిపనివారి ప్రాధాన్యతపై వ్యాఖ్యానించండి.

(లేదా)

"పోడు" అనే ప్రత్యేక వ్యవసాయవిధానం ద్వారా కొండరెడ్లు పంటలను సాగుచేస్తారు. కొండలలో ఇది అత్యంత పురాతన విధానం. దీన్ని స్థలమార్పిడి వ్యవసాయం లేదా 'ఝూమ్' విధానం అని కూడా అంటారు. ఛత్తీస్‌గఢ్ మరియు అరుణాచల్‌ప్రదేశ్ వంటి ఈశాన్య రాష్ట్రాలలో పోడు అమలులో ఉంది. అడవిలో కొంత ప్రాంతంలో చెట్లను నరికి, వాటిని కాల్చి చదును చేస్తారు. ఆ ప్రాంతంలో కొన్ని సంవత్సరాలు సాగు చేస్తారు. తరవాత నిస్సారమైన ఆ ప్రాంతాన్ని విడచి మరొక ప్రాంతానికి వెళ్లి అక్కడ చెట్లు నరికి మళ్ళా కొన్ని సంవత్సరాలు వ్యవసాయం చేస్తారు.

పై పేరాగ్రాఫ్ చదివి కొండరెడ్ల వ్యవసాయంపై వ్యాఖ్యానించండి.

12.

| క్ర. సం. | భౌగోళికాన్వేషకుడు | మాతృదేశం | సాధించింది |
|---|---|---|---|
| 1 | కొలంబస్ | ఇటలీ | కరేబియన్ ద్వీపాలు కనుగొనడం |
| 2 | హెన్రీ | పోర్చుగీసు | సముద్రమార్గాల పటాలు తయారు చేయడం |
| 3 | వాస్కోడిగామా | పోర్చుగీసు | భారతదేశానికి సముద్రమార్గం కనుగొనడం |
| 4 | మాజిలాన్ | పోర్చుగీసు | ఫిలిప్పీన్స్ దీవులు కనుగొనడం<br>పసిఫిక్ సముద్రానికి నామకరణం |

అ) భారతదేశానికి సముద్ర మార్గాన్ని కనుగొన్న నావికుడెవరు?

ఆ) పసిఫిక్ మహాసముద్రానికి ఆ పేరు పెట్టింది ఎవరు?

ఇ) కొలంబస్ ఏ దేశస్థుడు?

ఈ) హెన్రీ యొక్క ఘనతను తెలపండి?

(లేదా)

అక్షాంశాలు భూమికి అడ్డంగా (పడమర నుండి తూర్పుకు) గీసి ఉన్న ఊహారేఖలు. ఈ అక్షాంశాలలో పొడవైనది భూమధ్య రేఖ. ఇది గ్లోబును రెండు సమాన భాగాలు చేస్తుంది. ఈ రెండు అర్థభాగాలను అర్థగోళాలు అంటారు. రేఖాంశాలు ఒక ధృవం నుండి వేరొక ధృవాన్ని నిలువుగా కలుపుతూ ఉండే రేఖలు. అక్షాంశాల్లా కాకుండా ఇవన్నీ ఒకే పొడవును కలిగి ఉంటాయి. రెండు ముఖ్యమైన రేఖాంశాలు ఉన్నాయి. ఒకటి గ్రీనిచ్ రేఖాంశం. దీనినే $0^\circ$ రేఖాంశం అనికూడా అంటారు. మరొకటి అంతర్జాతీయ దినరేఖ. దీనిని $180^\circ$ ల తూర్పు / పశ్చిమ రేఖాంశం అనికూడా అంటారు. పై సమాచారం ఆధారంగా అక్షాంశాలు, రేఖాంశాల భేదాలను ఒక పట్టిక రూపంలో చూపండి.

13. భారతదేశ పటంలో కింది వానిని గుర్తించండి.

1. న్యూఢిల్లీ
2. అమరావతి
3. అండమాన్ నికోబార్ దీవులు
4. గోదావరి నది

(లేదా)

1. మహాబలేశ్వరం దగ్గర పుట్టిన నది
2. బంగాళాఖాతం
3. మగధ రాజ్యం
4. లక్ష దీవులు

Regd.No. ____ **6B** Marks: ____

## సంగ్రహణాత్మక మదింపు - 1 (2017 - 18)

## సాంఘికశాస్త్రం

## పార్టు - బి

తరగతి: 6 (గరిష్ఠ మార్కులు: 20)

| విద్యా ప్రమాణం | AS 1 32M | | | | | AS 2 8M | AS 3 12M | | AS 4 8M | | | AS 5 12M | | AS 6 8M | | | మొత్తం | గ్రేడ్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్న సంఖ్య | 3 | 4 | 9 | 10 | 14-29 | 11 | 5 | 12 | 1 | 6 | 30-31 | 7 | 13 | 2 | 8 | 32-33 | 80 | |
| పొందిన మార్కులు | | | | | | | | | | | | | | | | | | |
| మొత్తం | | | | | | | | | | | | | | | | | | |

విద్యార్థి పేరు : .................................................... క్రమ సంఖ్య : ..............................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.
3. ప్రతి ప్రశ్నకు 1 మార్కు **20 × 1 = 20**

14. తూర్పు దిక్కుగా చేతులు చాచి నిలబడినప్పుడు నీ యొక్క ఎడమచేతివైపు గల దిక్కు ( )

ఎ) పడమర బి) దక్షిణం సి) తూర్పు డి) ఉత్తరం

15. కింది వాటిని జతపరచండి. ( )

1. పట్లా ( ) ఎ) పనివారు
2. భాగ ( ) బి) సంస్కృత పదం
3. భర్తుకా ( ) సి) పన్ను
4. జన ( ) డి) గ్రామపెద్ద

ఇ) గ్రీకుపదం

ఎ) 1. డి 2. సి 3. బి 4 ఇ  బి) 1. డి 2. సి 3. బి 4 ఎ

సి) 1. డి 2. సి 3. ఎ 4 బి  డి) 1. ఎ 2. బి 3. డి 4 సి

16. హైమన్ డార్ఫ్ ఒక ( )

ఎ) మానసిక శాస్త్రవేత్త బి) ఖగోళ శాస్త్రవేత

సి) పర్వతారోహకుడు డి) మానవ విజ్ఞాన శాస్త్రవేత్త

17. కొలంబస్‌కి సంబంధించిన సరి అయిన వాక్యం. ( )

ఎ) ఐరోపా నుండి పడమర దిశగా బయలుదేరాడు.

బి) ఐరోపా నుండి ఉత్తర దిశగా బయలుదేరాడు.

సి) భారతదేశం యొక్క తూర్పు తీరానికి చేరుకున్నాడు.

డి) ఐరోపా నుండి భూ మార్గం ద్వారా ఇండియా చేరాడు.

18. ఎత్తుగా సమతలంగా ఉండే భూస్వరూపం ( )

ఎ) కొండ బి) పీఠభూమి సి) మైదానం డి) పర్వతశ్రేణులు

19. దిక్సూచి ఎల్లప్పుడూ ఏ దిక్కును సూచిస్తుంది. ( )

ఎ) తూర్పు బి) దక్షిణం సి) ఉత్తరం డి) పశ్చిమం

20. కృష్ణానది ఏ సముద్రంలో కలుస్తుంది? ( )

ఎ) బంగాళాఖాతం బి) అరేబియా మహాసముద్రం

సి) పసిఫిక్ మహాసముద్రం డి) అట్లాంటిక్ మహాసముద్రం

21. బి.పి.టి. అనేది ఒక....? ( )

ఎ) చెరుకు పంటలో రకం బి) వరిరకం సి) పురుగుమందు డి) పప్పుధాన్యం

22. వినుకొండ రాతి చిత్రకళా స్థావరం ఏ జిల్లాలో కలదు. ( )

ఎ) చిత్తూరు బి) తూర్పు గోదావరి సి) గుంటూరు డి) నెల్లూరు

23. సరి కాని జతను గుర్తించుము ( )

ఎ) డెల్టా – గ్రీకుపదం బి) గోదావరి–మహాబలేశ్వరం

సి) స్వర్ణ – వరిలో ఒక రకం డి) ప్రకాశం బ్యారేజి – కృష్ణానది

24. షోడశ మహాజనపదాలలో బలమైన రాజ్యం ( )

ఎ) అంగ బి) మగధ సి) కోసల డి) వజ్జి

25. పటంలో దూరాన్ని చూపడానికి _______ ఉపయోగపడుతుంది. ( )

ఎ) దిక్కు బి) మూలలు సి) స్కేలు డి) చిహ్నాలు

26. హైదరాబాద్ నగరం ఏ పీఠభూమిలో ఉంది. ( )

ఎ) మాల్వా బి) దక్కను సి) అరేబియా డి) పైవేవీకావు

27. ఖండాలు ఎన్ని? ( )

ఎ) 5 బి) 9 సి) 7 డి) 8

28. మంచు కవచం అని పిలవబడిన ఖండం. ( )

ఎ) ఆసియా బి) ఆస్ట్రేలియా సి) ఆఫ్రికా డి) అంటార్కిటికా

29. ఈ కింది వానిలో ఆహారపు పంట. ( )

ఎ) తేయాకు బి) పొగాకు సి) వరి డి) పసుపు

30. సంచార తెగలను డినోటిపై చేసిన చట్టం _______ సంవత్సరంలో చేయబడింది. ( )

ఎ) 1952 బి) 1953 సి) 1871 డి) 1954

31. గ్లోబు దేనికి నమూనా ( )

ఎ) భూమి బి) ఆకాశం సి) చంద్రుడు డి) సూర్యుడు

32. అనంతపురం జిల్లాలోగల పాల్వాయి దేనికి ప్రసిద్ధి ( )

ఎ) పురాతన పనిముట్లు బి) మట్టిపాత్రలు

సి) బూడిద దిబ్బలు డి) రాతి పనిముట్లు

33. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ( )

ఎ) శ్రీమతి మీరాకుమార్

బి) శ్రీ రామనాథ్ కోవింద్

సి) శ్రీ నరసింహన్

డి) శ్రీ అహమ్మద్ అన్సారి

